తగ్గిన చలి..పెరిగిన ఎండలు

-అప్పుడే..కూలర్లు, ఏసీ షాపులకు క్యూ

హైదరాబాద్, జనవరి 30 ప్రభాతవార్తః గత మూడు నెలలుగా ప్రజలను గజగజ వణికించిన చలి కాలానికి ఎండ్ కార్డు పడే టైమ్ వచ్చింది. ప్రతి యేటా నవంబర్ నెలలో మొదలయ్యే వింటర్ సీజన్ ఫిబ్రవరితో ముగియనున్న విషయం తెలిసిందే. మరో రెండు రోజులు అయితే జనవరి ముగిసి.. ఫిబ్రవరి నెలలోకి అడుగు పెట్టబోతున్నాం. సాధారణంగా సంక్రాంతి పండుగ తర్వాత నుంచి చలి ప్రభావం తగ్గుతూ వస్తోంది. ఫిబ్రవరి నాటికి పూర్తిగా వింటర్ సీజన్ ముగిసి.. మార్చి మొదటి నుంచి వేసవి కాలంలోకి ఎంట్రీ ఇస్తాం. దాదాపు నాలుగు నెలల పాటు చలికి వణికిపోయిన ప్రజలు ఇక భానుడి ప్రతాపానికి భగ భగ మండిపోతారు. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వల్ల ప్రతి యేటా ఎండలు మండిపోతున్నాయి. ఈ తరుణంలో వాతావరణ శాఖ ప్రజలకు మరో మండి పోయే వార్త చెప్పింది. ఈ ఏడాది ఒక నెల ముందుగానే అంటే.. ఫిబ్రవరి నుంచే ఎండలు దంచి కొట్టే అవకాశం ఉందని తెలిపింది. సహజంగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో హైదరాబాద్ చాలా చాలా కూల్గా ఉంటుంది కానీ మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి ఒక నెల ముందుగానే ఎండలు మండిపోయే ఛాన్స్ ఉందని పేర్కొంది వాతావరణ శాఖ. హైదరాబాద్లో వాతావరణం అసాధారణంగా మారి ఫిబ్రవరి నుంచే ఎండలు దబిడి దిబిడి వాయించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భానుడి ప్రతాపం నుంచి తప్పించుకోవడం కోసం ప్రజలు ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వచ్చేనెలైతే ధరలు పెరగనున్నాయనే నేపథ్యంలో మధ్య తరగతి వారు అప్పుడేకూలర్లు.. ఉన్నోళ్లు ఏసీ షాపులకు క్యూ కడుతున్నారు.

హైదరాబాద్ వార్త

రసాభాసగా "జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్"

-చర్చ లేకుండానే రూ.8,440 కోట్ల బడ్జెట్కు కౌన్సిల్ ఆమోదం

-ఆరుగ్యారంటీలపై చర్చించాలని బిఆర్ఎస్ పట్టు

-మేయర్ పోడియం చుట్టుముట్టి నిరసన

-ఆందోళన విరమించకపోవడంతో కార్పొరేటర్ల సస్పెన్షన్

-అనంతరం పలు అంశాలపై చర్చించిన బిజెపి, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు

హైదరాబాద్, జనవరి 30,ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశం ఉద్రిక్తతల నడుమ కొనసాగింది. మేయర్ గద్వాల్ విజయల క్ష్మీ సభను ఉదయం పదిన్నర గంటలకు మొదలు పెట్టగా తొలుత దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం, గాంధీ వర్ధంతి పురస్కరించుకొని నివాళులర్పించారు. తొలుత బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు మేయర్ ప్రకటించగా ఆరు గ్యారంటీలపై చర్చించాలని బిఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు.మేయర్ పోడియాన్ని చుట్టుముట్టా రు. దీంతో సభ 5నిమిషాలపాటు వాయిదా వేసి ఆతర్వాత సభను ప్రారంభించారు. అయినప్ప టికీ బీఆర్ఎస్ సభ్యులు నిరసన కొనసాగించడంతో మరోరెండు సార్లు వాయిదా వేసి తిరిగి సభ ప్రారంభం కాగానే 2025-26 ఆర్థిక సంవ త్సరానికి గాను రూ.8,440 కోట్ల బడ్జెట్ను ఆమోదిస్తున్నట్లు మేయర్ ప్రకటించారు. దీంతో మేయర్ తీరుపై సభ్యులు విస్మయానికి గురయ్యా రు. కనీస చర్చ లేకుండానే ఎలా ఆమోదిస్తారం టూ మండిపడ్డారు. అంతకుముందు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల కార్పొరేటర్ల మధ్య తోపులాట చోటుచేసుకున్నది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రదర్శించిన ప్లకార్డులను కాంగ్రెస్ సభ్యులు చించి వేడయంతో పలువురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో మార్షల్స్ వచ్చి నలుగురు బిఆర్ఎస్ కార్పొరేటర్లను బయటకు తీసుకెళ్ళారు. ఆతర్వాత తమ కార్పొరేటర్లను లో పలికి పంపించాలని మిగతా బిఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టడంతో సభలో మరింత ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం మార్షల్స్ బీ.ఆర్.ఎస్ సభ్యులను సస్పెం డ్ చేయగా మార్షల్స్ వచ్చి వారిని బయటకు పంపించారు.

బిజెపి,కాంగ్రెస్, ఎంఐఎం సభ్యుల చర్చ..

ఈసందర్భంగా నగరంలోని వివిధ సమస్యలపై బిజెపి, కాంగ్రెస్ ,ఎంఐఎం సభ్యులు చర్చించారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగర అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా ఆలోచిం చాలని కోరారు. ప్రధానంగా శానిటేషన్ నిర్వహ ణ, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, నగర శివారు ప్రాంతాల అభివృద్ధి పై చర్యలు తీసుకోవాలని, జీహెచ్ ఎంసీకి అధిక ఆదాయ వనరులు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్లు కోరారు. నగరంలోని పలు కార్పొరేట్ పాఠశాలలు ట్యాక్స్ కట్టడంలేదని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి ట్యాక్స్ రికవరీ చేయాలని సూచించారు. క్షేత్ర పరిధిలో పనులు జరిగేలా అధికారుల సేవలను వినియోగించాలని కోరారు. క్రీడా ప్రాంగణాలు/ మైదానాల అభివృద్ధి, పార్కులలో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయా విభాగాల అధికారులు వివరణ ఇచ్చారు. నగరంలోని పార్కులు, క్రీడా మైదానాలలో అవసరమైన ఫెసిలిటీస్ కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాలలో అవసరమైన ఆయా వసతులను సమకూర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఆయా వసతులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. స్ట్రీట్ లైట్లకు సంబంధించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని, లైటింగ్ కు సంబంధించిన కాంట్రాక్టర్లను నియమించామని, త్వరితగతిన పూర్తి చేస్తారని తెలిపారు.

పాలమండలిపై విశ్వాసం ఉండేలా పనిచేయాలి : ఎంపి ఈటెల

బిజెపి ఎంపీ, ఎక్స్ అఫిషియో మెంబర్ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. పాలక మండలి పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండేలా పనిచేయా లని సూచించారు. నగర ప్రజల సమస్యల పరిష్కారంలో అందరూ సమన్వయంతో పనిచే యాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతు లు కల్పించాలని, నగరంలో సౌకర్యాలకు నోచు కొని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగరంలోని అన్ని నీటి వనరులు దుర్గంధ పూరితం కాకుండా మురికిని తొలగిం చేలా చర్యలు చేపట్టాలని కోరారు.

బిచ్చగాళ్ల వేషాదరణలో బిజెపి కార్పొరేటర్లు .. సమావేశం వద్ద బిక్షాటన..

బిచ్చగాడి వేషాదారణలో మల్కాజీగిరి కార్పొరేటర్ శ్రావణ్

జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు వినూత్న నిరసనకు దిగారు. బిక్షగాళ్ల వేషాధరణలో బిక్షాటన చేస్తూ జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. రాజ కీయ వివక్షతతో తమ వార్డులకు జీహెచ్ఎంసీ పాలక వర్గం నిధులు కేటాయించడం లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు బిక్షాటనతో వినూత్న నిరసన చేపట్టారు. అలాగే గోషామహాల్ స్టేడియం కూ ల్చేద్దని.. అక్కడ కాకుండా ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి ఉన్న చోట దాని వెనుక స్థలంతో ఉస్మా నియా ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. దీంతో బిచ్చగాళ్ల వేషధారణలతో కౌన్సిల్ సమావేశానికి వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకోవడం కాసేపు వాగ్వివాదానికి దారి తీసింది.

రాంగోపాల్పేట్ పిఎస్కు బిఆర్ఎస్ కార్పొరేటర్లు...

.రాంగోపాల్పేట పోలీస్స్టేషన్లో బీఆర్ఎస్ కార్పొరేటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని.

కౌన్సిల్మీటింగ్లో జరిగిన రసాభాసలో బిఆర్ఎస్ సభ్యులు మేయర్ విజయలక్ష్మీ సస్పెండ్ చేయగా వారిని అరెస్ట్ చేసి రాంగోపాల్పేట్ పిఎస్కు తరలించారు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని కార్పొరేటర్లు నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలలో ప్రశ్నించిన కారణంగానే మా కార్పొరేటర్ లను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తమ కార్పొరేటర్ లను బయటకు పంపి బడ్జెట్ను ఆమోదించడం దుర్మార్గం అని ధ్వజమెత్తారు. ఎలాంటి చర్చ జరగకుండా బడ్జెట్ ఆమోదించడం సరికాదని పేర్కొన్నారు. బిఆర్స్ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపట్టి హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారిందని విమర్శించారు. గత సంవత్సరం బడ్జెట్ లో కేటాయించిన నిధులలో ఎంత మేరకు ఖర్చు చేశారో చర్చించాలని ప్రశ్నించినందుకే బిఆర్ఎస్ కార్పొరేటర్ లను అరెస్ట్ చేశారని ఆరోపించారు. సమావేశ మందిరంలో మార్షల్స్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వ్యవహరించిన విధానం సరైనది కాదన్నారు. అధికారంలో ఉన్నామని ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిపై ప్రజాస్వామ్య యుతంగా ప్రజాక్షేత్రంలో పోరాడతామని తలసానిస్పష్టం చేశారు.

నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నర్సరీ మేళాలో ఆకట్టుకున్న పూల మొక్కలు

సిపిఆర్పై అవగాహన లేకపోవడంతోనే మరణాలు

-నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్...

పంజగుట్ట, జనవరి 30 ప్రభాతవార్త:

పోలీసు కమిషనర్ కార్యాలయము, బంజారాహిల్స్ హైదరాబాదు నందు సీపీఆర్ (హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య) పై నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సివి ఆనంద్ ఐపిఎస్ డిజి, కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, ఈ సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని మైత్రీ హాస్పిటల్స్ ,మెహదిపట్నం అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, మొదటి దశలో పోలీసు సిబ్బందికి సీపీఆర్పై శిక్షణ అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ రోజు రెండవ దశ నాలుగు రోజుల శిక్షణలో హైదరాబాద్ సిటీ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారు. వీరిని పదిహేను బ్యాచ్లుగా ఏర్పాటు చేసి ఒక్కో బ్యాచ్కి 90 నిమిషాల పాటు శిక్షణ ఇవ్వనున్నారు.ఇది పోలీసు కుటుంబాలతో పాటు సామాన్య ప్రజానీకానికి కూడా ఉపయోగపడే ముఖ్యమైన కార్యక్రమం అని అన్నారు . కార్డియాక్ అరెస్ట్ కారణంగా శరీరంలో ఆగిపోయిన రక్తం , ఆక్సిజన్ సరఫరాను సీపీఆర్ పునరుద్ధరిస్తుంది. గుండె మళ్ళీ కొట్టుకోవడం మొదలవుతుంది. మూర్ఛపోయిన వ్యక్తి మళ్ళీ కోలుకుంటాడు.సీపీఆర్ చర్య వలన గుండె నుండి ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని మెదడుతో సహా అన్ని అవయవాలకు వెళ్లేలా చేస్తుంది. ఈ చర్య మెదడు మరణాన్ని నివారిస్తుంది.సీపీఆర్ ప్రారంభించడంలో ఏదైనా ఆలస్యం జరిగితే మెదడుకు కోలుకోలేని విధంగా నష్టం జరుగుతుంది. అందువల్ల స్పృహ కోల్పోయిన వ్యక్తికి సీపీఆర్ వెంటనే ప్రారంభించాలి.సీపీఆర్ని ప్రారంభించడానికి వెనుకాడవద్దు .అత్యవసర పరిస్థితుల్లో, ప్రతి సెకను గణించబడుతుంది సీపీఆర్ ప్రారంభాన్ని ఆలస్యం చేయడం ప్రాణాపాయం కావచ్చు. మీరు సీపీఆర్ చేస్తున్నప్పుడు, అత్యవసర వైద్య సహాయం కోసం కాల్ చేయడం మర్చిపోవద్దు అని తెలిపారు. ఒక సర్వే ప్రకారం, మన భారతీయ జనాభాలో తొంభై ఎనిమిది శాతం మంది ఇంకా హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య విధానాలలో శిక్షణ పొందలేదు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఇది చాలా కీలకమైన మరియు ప్రాథమిక పద్ధతి.అమెరికా, జపాన్, సింగపూర్ మరియు యూరోపియన్ దేశాలు వంటి ఇతర దేశాలు తమ విద్యా విధానంలో సీపీఆర్ బోధించడాన్ని తప్పనిసరి చేశాయి. సీపీఆర్పై అవగాహన లేకపోవడంతో మరణాలు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గుండె ఆగిపోవడం వల్ల రోజుకు లక్షకు పైగా చనిపోతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఏటా దాదాపుఆరు కోట్ల మంది గుండెపోటుతో మరణిస్తున్నారు.హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య గురించి ప్రతి ఒక్కరిలో అవగాహన తీసుకురావడం చాలా అవసరము ఉన్నది అని అన్నారు. నేను గతంలో సిఐఎస్ ఎఫ్ లో పని చేసినప్పుడు ప్రతి ఒక్కరికి సీపీఆర్ పై ట్రైనింగ్ ఇచ్చినాము. కావున హైదరాబాదులోని పదహారు వేల మంది పోలీసు అధికారులు, సిబ్బందికి అందరికి హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య పై ట్రైనింగ్ ఇవ్వాలని ఆసుపత్రి వారిని కోరారు.ఈ కార్యక్రమంలో రక్షిత కృష్ణ మూర్తి ఐపిఎస్ డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, .అనూప్ జైకుమార్, సిటిసి ప్రిన్సిపల్, పెట్ల బూరుజు, మైత్రీ ఆసుపత్రికి సంబంధించిన డా.మహ్మద్ ముబీన్ హుస్సేన్, డా.మహ్మద్ సాదిక్ అజామ్ కార్డియాలజిస్ట్ , డా.ఫైసల్ ఆహ్మద్ , డా.జోహా డిఎంఓ, .నజీరుద్దీన్ ఆహ్మద్ అసిస్టెంట్ మేనేజర్ ,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నవరసభరితం మధుమతి సంపూర్ణ భామాకలాపం నృత్యప్రదర్శన

భామాకలాపం నృత్యరూపకంలో దృశ్యాలు

రవీంద్రభారతి, జనవరి 30 ప్రభాతవార్త : కూచిపూడి నృత్యానికి మూలపురుషుడు సిద్ధేంద్రయోగి రచించిన భామాకలాపం అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన జాతీ య కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం రాత్రి నవరసభరితంగా ప్రదర్శింపబడి విశేష ప్రేక్షకులను సమ్మోహితుల్ని చేసి ప్రశంసలందుకుంది. సురస అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చర్, ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వాహక సంస్థల ప్రతినిధులు సమీర్ కులకర్ణి, నిష్టల సుధామాలల పర్యవేక్షణలో ప్రముఖ నృత్యగురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ బిస్మిల్లాఖాన్ యువపురస్కార గ్రహీత వేదాంతం సత్యనరసింహశాస్త్రి నృత్యదర్శకత్వంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ నర్తకీమణులు మధుమతి కులకర్ణి సత్యభామ, విధుషి రాజశ్రీ శ్రీకృష్ణుడు, నాట్యాచార్య వేదాంతం సత్యనరసింహశాస్త్రి మాధవి పాత్రల్లో భామాకలాపం నృత్యప్రదర్శనను కేవలం సత్యభాష పాత్ర వరకే పరిమితం చేయకుండా పూర్తిస్థాయిలో శ్రీకృష్ణుడి పాత్రను ప్రవేశపెట్టి అద్భుతంగా నర్తించి మైమరపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, విశిష్ట అతిథులు రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, నవ్యనాటకసమితి అధ్యక్షుడు వి.విజయకుమార్ తదితరులతో కలిసి ప్రముఖ నాట్యగురువులు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా. వేదాంతం రామలింగశాస్త్రి, డా. ఆర్.ప్రసన్న రాణిలతోపాటు భామాకలాపం ప్రదర్శనలో పాల్గొన్న మధుమతి కులకర్ణి, రాజశ్రీలను ఘనంగా సత్కరించి అభినందించారు.

నేడు ఉస్మానియా ఆసుపత్రి ఏర్పాటుకు రంగం సిద్ధం

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త: వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్తో ఉస్మానియా ఆసుపత్రి ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సోమవారం గోషామహాల్ స్టేడియంలో ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి భూమి పూజ నిర్వహించనున్నారు.కోట్ల మంది ప్రజల కోసం 30 లక్షల స్క్వేర్ ఫీట్ల కెపాసిటీతో హాస్పిటల్ బిల్డింగ్స్ నిర్మాణం కాబోతోంది. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు..రెండు ఫ్లోర్లలో సెల్లార్ పార్కింగ్ వ్యవస్థ..అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ..అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు..ప్రతి డిపార్టుమెంట్లో ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు.. ఇలా ఇంకా ఎన్నో అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కొత్త ఉస్మానియా హాస్పిటల్ రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ హాస్పిటల్ నిర్మాణంపై అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 'ఉస్మానియా ఆసుపత్రికి పునర్వైభవాన్ని తీసుకొస్తాం. 26.30 ఎకరాల విస్తీర్ణంలో 32 లక్షల స్క్వేర్ ఫీట్ సామర్థంతో హాస్పిటల్ భవనాలు ఉంటాయి. హాస్పిటల్లో మొత్తం 2 వేల పడకలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం 22 డిపార్టుమెంట్లు ఉండగా అదనంగా మరో 8 డిపార్టుమెంట్లతో కొత్త ఉస్మానియాలో ప్రారంభిస్తాం. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నస్టిక్ సేవలను ఒకేచోట అందుబాటులో ఉండేలా చూస్తున్నాం. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లో ఓపీ సేవలు ఉంటాయి. ప్రతి డిపార్ట్మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉన్నాయి'అని చెప్పారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు ఉంటాయని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. ప్రతి గదిలో గాలి, వెలుతురు ఉండేలా డిజైన్లు చేయాలని అధికారులకు సూచించామన్నారు.

రెండు ఫ్లోర్లలో సెల్లార్ పార్కింగ్ వ్యవస్థ, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నలువైపులా రోడ్లు, అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, గ్రౌండ్ ఫ్లోర్లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు, పేషెంట్ అండ్ అటెండెంట్ల కోసం ఆస్పత్రి ఆవరణలోనే ధర్మశాల, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్ప్లాంటేషన్ యూనిట్ ఉంటాయని తెలిపారు. ఉన్న 38 ఎకరాల స్థలంలో 26.30 ఎకరాలను హాస్పిటల్ కోసం ఇచ్చిన పోలీస్ శాఖ, గోషామహాల్ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ నిర్మాణంలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని అధికారులకు మంత్రి ఆదేశించారు.

రోజుల తరబడి రోడ్లపై పేరుకుపోయిన చెత్త..

నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త : ఉమామహేశ్వర, నల్లపోచమ్మ ఆలయం కమాన్ వద్ద రోజుల తరబడి చెత్త పేరుకుపోయి ఉండడంతో ఆ మార్గంలో వెళ్లాలంటేనే ఈసడించుకునే పరిస్థితులు నెలకొ న్నాయి. గుడికి వెళ్లదామంటే ముక్కుపుటాలు అదిరిపోయేలా దుర్వాసన వస్తుండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. రోడ్ల మీదనే చెత్తా చెదారం కుప్పలు తెల్పలుగా పేరుకుపోయి అనారోగ్యకర వాతావరణం అలుముకుంటోంది. గత 25 రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్న శానిటేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఏమాత్రం ఫలితం లేకుండా పోయింది. సిబ్బంది తక్కువ ఉన్నారని, సరిపడా ట్రాక్టర్లు లేకపోవడంతో చెత్తను సకాలంలో తొలగించలేకపోతున్నామని అధికారులు బాహాటంగానే చెప్పడం గమనార్హం. చేసేదేమీ లేక ఆలయ కమిటీ ప్రతినిధులే చొరవ తీసుకుని అక్కడ చెత్త వేయరాదంటూ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ అక్కడే చెత్త వేస్తుండడం, ఆపై మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది తొలగించకపోవడంతో చిన్నపాటి డంపింగ్యార్డులా మారిపోయింది. ఇక్కడి పరిస్థితి చూస్తే అసలు ప్రజలు ఉండే బస్తీనా లేక డంపింగ్ యార్డా అన్న అనుమానం కలుగకమానదు. మరోవైపు అపిశుభ్ర పరిస్థితులతో దోమలు వ్యాప్తి చెందుతుండడంతో ఎక్కడ విష జ్వరాల బారిన పడాల్సి వస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పాలక మండలి ముగియగా తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రజాప్రతినిధులు కూడా లేకపోయారని, అధికారులైనా సత్వరమే స్పందిస్తారని అనుకుంటే వారు కూడా కుంటిసాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉంటుండడంతో మురుగునీరు రోడ్ల మీదనే ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. కనీసం నడవలేని పరిస్థితులు నెలకొన్నాయి.

రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

బాలానగర్లో పేలుడు కలకలం

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో పేలుడు సంభవించింది. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గాంధీనగర్లోని ఓ చెత్తకుండీలో బ్లాస్ట్ జరిగింది. దీంతో చెత్త క్లీన్ చేస్తున్న మహిళ కార్మికురాలికి స్వల్ప గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మహిళను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో స్థానికులు భయాందోళన చెందారు. కాసేపటి దాకా ఏం జరిగిందో అర్థం కాక అయోమయానికి గురయ్యారు. విషయం తెలుసుకుని కాస్త కుదుటపడ్డారు. పేలుడులో గాయపడ్డ కార్మికులు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బానే ఉందని.. ఆమె ప్రాణానికి ఎలాంటి అపాయం లేదని వైద్యులు వెల్లడించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చెత్తలో కుండీలో పేలుడికి గల కారణాలపై పోలీసులు కూపీ లాగుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అప్పులు తీర్చలేక మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య..

పేట్ బషీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త : ఆరోగ్యం బాగోలేక కొందరి దగ్గర అప్పులు చేసి, ఆ అప్పులను తీర్చలేక మనోవేదనకు గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యాల వేణు గోపాల రెడ్డి (39) బిల్డర్గా పని చేసుకుంటూ తన కుటుంబంతో కలిసి కొంపల్లిలోని ఎస్వీ రెసిడెన్సీలో నివాసం ఉంటున్నాడు. అయితే అతని ఆర్థిక పరిస్థితులు బాగోలేక కొందరి దగ్గర అప్పులు చేసి, అట్టి అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై బుధవారం సాయంత్రం 6గంటలకు తన ఇంటి నుండి తన ఆఫీస్ ఏజీ కాలనీ, గుండ్లపోచంపల్లికి వెళ్లి, అక్కడ ఒక పేపర్పై తాను చేసిన అప్పులు తీర్చలేక చనిపోతున్నట్లు సూసైడ్ నోట్ రాసి, ఒక చీరతో సీలింగ్ ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్పోర్ట్స్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి

స్పోర్ట్స్ అథారిటి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎఐవైఎఫ్ కార్యకర్తలు

సైఫాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: డిఎస్సీ 2024 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని, స్పోర్ట్స్ కోటాలో అర్హత పొందిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ కార్యకర్తలు గురువారం ఎల్‌బి స్టేడియంలో ఉన్న స్పోర్ట్స్ అథారిటి కార్యలయం ఎదుట అభ్యర్థులతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ పోస్టుల నియామకాలలో కొన్ని అవకతవకలు జరిగాయని, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ఎస్జిటి పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. నో టిఫికేషన్‌లో ఇచ్చిన ఫామ్ 2 కండిషన్‌ను అడ్డుపెట్టుకుని కొందరూ అక్రమార్కులు ఉపాధ్యాయ పోస్టులను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని స్పోర్ట్స్ కోటా రిక్రూట్‌మెంట్‌లో జరిగిన అక్రమాలను వెలికితీసి అర్హులకు ఉద్యోగాలు ఇవ్వకుండా డబ్బులు దండుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ధర్నాలో ఎఐవైఎఫ్ నాయకులు నెర్లకంటి శ్రీకాంత్, ఆర్.బాలకృష్ణ, మధు, పి.శివ శంకర్, కళ్యాణ్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రకృతికి తీరని నష్టం

-బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు.

బేగంపేట జనవరి 30,ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రకృతికి నష్టం చేకూరుతుందని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి అన్నారు.గురువారం బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత,పరిశుభ్రత ,తడిచెత్త,పొడిచెత్త వైద్య పరికరాల భద్రత అనే అంశాలను తెలియజేస్తూ జీహెచ్ఎంసీ సిబ్బందితో కల్సి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వమించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ధనాగౌడ్ మాట్లాడుతూ తడి చెత్త,పొడి చెత్త వేరు వేరుగా పోగుచేయాలని ,జీహెచ్ఎంసీ సిబ్బందికి కూడా రెండు వేర్వేరుగా అందించాలన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ కె.పద్మావతి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం అధికం కావడంతో ఓజోన్ పొర దెబ్బతింటుందని,దీనివల్ల జీవరాశి మనుగడ కోల్పోవలసి వస్తుందన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు, సంధ్యా, నర్సింహ,ప్రసన్న,జీహెచ్ఎంసీ సిబ్బంది,వాలెంటీర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత డేటా ఇంజనీర్ కోర్సు

హైదరాబాద్, జనవరి 30 ,ప్రభాతవార్త:

సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణలోని నిరుద్యోగ యువత కోసం ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఓప్రకటనలో తెలిపారు. తెలంగాణ యువతకు విలువైన కెరీర్ అవకాశాలను అందించే ప్రయత్నంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ఉచిత కోర్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజనీరింగ్ రంగంలో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలతో నిరుద్యోగ గ్రాడ్యుయేట్‌లను సన్నద్ధం చేయడం తమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈకోర్సుల్లో చేరేందుకు బిఎస్సీ,ఎంఎస్సీ,బిటెక్, ఎంటెక్, ఎంసిఏలో డిగ్రీలు కలిగి 2021-2024 పాస్‌అవుట్ గ్రాడ్యుయేట్లందరికీ అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కార్యక్రమం డేటా ఇంజనీరింగ్‌లో ప్రయోగాత్మక అనుభవాన్ని అందించి నైపుణ్యాలను పొందేలా చేయడంతోపాటు ప్రోగ్రామ్‌లో విజయవంతమైన అభ్యర్థులు కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సైతం అందుకుటుంటారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం 905 2372023ను సంప్రదించాలని పేర్కొన్నారు.

దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్‌నాయక్

దుండిగల్, జనవరి 30 ప్రభాతవార్త:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పురపాలిక సంఘం నూతన కమీషనర్‌గా వెంకటేశ్వర్‌నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కమీషనర్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్‌నాయక్ బదిలీపై దుండిగల్ పురపాలిక సంఘంకు రాగా ఇక్కడ ఇప్పటి వరకు కమీషనర్‌గా విధులు నిర్వర్తించిన కల్వకుంట్ల సత్యనారాయణరావు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పౌరసేవలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పురపాలిక అభివృద్ధియే లక్ష్యంగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు.

అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే : ఎమ్మెల్యే కెపి

ముత్యాలమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్ బషీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త

అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 132 జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎంతో శక్తివంతమైన ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ రాఘవేంద్ర వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి, కోశాధికారి సిహెచ్.రాజు, గౌరవాధ్యక్షులు ఐ. ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి రాజు, ఆలయ కమిటీ చైర్మన్ టి. రాజేశ్వర్, కోశాధికారి డి. బాల్ రాజ్, సంక్షేమ సంఘం, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న చింతల నాగరాజు

జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

4వ వార్డు పికెట్‌లో మహాత్మగాంధీకి నివాళులర్పిస్తున్న బొల్లు కిషన్ తదితరులు

మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న టిఎన్‌జిఓ నాయకులు

మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లలర్పిస్తున్న ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త

గాంధీజీ సేవలు మరువలేనివి

జీడిమెట్ల పరిధిలో..

జీడిమెట్ల, జనవరి 30, ప్రభాతవార్త : అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు మహాత్మా గాంధీ అని కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావని స్వేచ్ఛ స్వతంత్రాలు ప్రసాదించిన మన మహా నాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐలయ్య, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పికెట్ గాంధీ నగర్‌లో..

కంటోన్మెంట్,జనవరి 30 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన చేసిన త్యాగాలతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని టీపిసిసి కార్యదర్శి, కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్ తెలిపారు. మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి పికెట్ గాంధీ నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్, హరిక్రిష్ణ, గుడ్డుబాయ్, ఎస్.వెంకటేశ్, డి.బాబు రావ్, రామక్రిష్ణ, మహిళా నాయకురాళ్లు వందన,రేఖ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో...

గన్‌ఫౌండ్రి,జనవరి 30 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ వర్ధంతిన్ని పురస్కరించుకుని గురువారం నాంపల్లిలోని తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ పాల్గొన్ని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్లు ఆర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్,ప్రతినిధులుశ్రీకాంత్, ప్రభాకర్,సత్యనారాయణ,మొహమ్మద్‌వహీద్,ముస్తాఫాషరీఫ్ పాల్గొన్నారు.

గౌలిగూడ పార్టీ కార్యాలయంలో...

గోషామహల్,జనవరి 30ప్రభాతవార్త: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని గురువారం గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త పాల్గొన్ని మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పించారు.ఈకార్యక్రమంలో నరేష్ దూత్‌పాల, రాజు తదితరులు పాల్గొన్నారు.కాగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి బోనాల శ్రీనివాస్ గుప్త పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు.

చాంద్రాయణగుట్ట,యాకుత్‌పుర నియోజకవర్గాలలో

యాకుత్‌పుర,జనవరి 30 ప్రభాతవార్త : చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంఛార్జి బోయ నగేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చాంద్రాయణగుట్టలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యాకుత్‌పుర నియోజకవర్గంలో..

యాకుత్‌పుర నియోజకవర్గం గౌలిపురలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవిరాజ్,టిపిసిసి కార్యదర్శులు అల్లం భాస్కర్, మామిడి కృష్ణ,ఎ.బ్లాకు అధ్యక్షులు మామిడాల శ్రీనివాస్‌లు కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, నలిని గౌడ్,రాకేష్,ఫిరోజ్,ఖాదర్,శశి యాదవ్,లడ్డూ పటేల్,నరసింహ,చిన్న,అనిల్ యాదవ్,శివ కిరణ్‌లు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో...

కుత్బుల్లాపూర్, జనవరి 30ప్రభాతవార్త : సర్గీయ మహాత్మాగాంధీ వర్ధంతి కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణనగర్‌లోని బాపూజీ విగ్రహానికి చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్యసంఘ అధ్యక్షులు జూలూరు విజయ్ గుప్తా ప్రధానకార్యదర్శి మహాంకాళీ ప్రభురాజ్ గుప్తా, కోశాధికారి ఇల్లెందుల కృష్ణకుమార్ గుప్తాలఆధ్వర్యంలో బాపూజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అహింస అనే ఆయుధంగా యావత్‌భారతదేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చి సాతంత్ర్యం సాధించిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపారం మురళిగారి గుప్తా, జూలూరు వీరేందర్‌గుప్తా, పొల రమేశ్‌గుప్తా, జగన్నాధం గుప్తా, బెజగం రాజుగుప్తా, సత్యప్రసాద్‌గుప్తా, ఇడుపుల కృష్ణమూర్తి, ఉమాశంకర్‌గుప్తా, నాంపల్లి విజయ్ గుప్తా, రామకుప్ప శ్రీనివాస్‌గుప్తా, బెజగం రాజు, సత్యప్రసాద్, రమేశ్, బాలు, చేపూరి జగదీశ్, ప్రసాద్, భద్రయ్య, ఎం.శ్రీనివాస్, శివకుమార్, నవీన్, నవీశ్, బిక్షపతి, కిరణ్‌కుమార్, ఉప్పల శ్రీనివాస్, సిద్దిరాములు, రాజయ్యగుప్తాలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో శేరిలింగంపల్లి అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి : జగదీశ్వర్‌గౌడ్ డిమాండ్

శేరిలింగంపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో నియోజక వర్గ అభివృద్ధికి నిధుల కెటాయింపులపై మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పలు అంశాలను లేవనెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశంలో శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించాలని నగర మేయర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నెలకున్న డ్రైనేజీ,మంచినీటి సమస్య పరిష్కారానికి,సీసీ రోడ్లు,ఇతర మౌళిక వసతుల కల్పనలపై అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. అదే విధంగా నియోజక వర్గంలోని నెలకున్న పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చామని, ముఖ్యంగా ప్రనజలు కష్టపడి సంపాదించిన

గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన బడ్జెట్ సమావేశంలో శేరిలింగంపల్లి సమస్యలపై మాట్లాడుతున్న కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

స్థలాలలో ఇల్లుకట్టుకునే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. దళారులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురుచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూసీడీ,డిపార్ట్‌మెంట్ సమైక్య మహిళా గ్రూప్ అభివృద్ధి కోసం 17కోట్లు మంజూరు చేయటం సంతోషదాయ కమన్నారు. రోడ్లు, బ్రిడ్జి సీఆర్ఎంపి,ఫుట్ ఓవర్ బ్రిడ్జికు నిధులు మంజూరు,నూతన స్ట్రీట్ లైట్లు, ఏర్పాట్లు సంతోషదాయకమన్నారు. మరిన్ని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, వాటిని మరామ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు.

గోషామహల్ పోలీస్‌స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం వద్దు

గోషామహల్,జనవరి 30ప్రభాతవార్త: గోషామహల్ పోలీస్‌స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ నిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని గోషామహల్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,ఉద్యమనేత ఆర్వీ మహేందర్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి బిఆర్ఎస్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈమేరకు గోషామహల్ పరిరక్షణ సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్ని మద్దతు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలంతా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి వ్యతిరేకంగా ఉన్నట్లు తెలిపారు .పోలీసు స్టేడియంలో నిర్మాణం చేయాల్సిన అవసరం ఏమివచ్చిందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన 420 హామిలను ప్రక్కన పెట్టి ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పాలన చేయడం ఎంత వరు సమంజసమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొండిగా వ్యవహరించడం పద్ధతి,కాని న్యాయం కాదన్నారు.ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి మొగ్గుచూపితే,పోలీసు స్టేడియం చుట్టు ఉన్న బస్తీలకుచెందిన వేలాదిమంది ప్రజలతో కలిసి బిఆర్ఎస్

నిరసన వ్యక్తం చేస్తున్న ఆందోళనకారులు

పార్టీ ఆద్వర్యంలో అడ్డుకుంటామ న్నారు. ఈసమావేశంలో పరిరక్షణ ప్రతినిధులు వినోద్‌యాదవ్, దత్తు కోయల్కర్, దుర్గానేహల్,పవన్‌కుమార్, విష్ణుబాబు,దీపక్ తదితరులు పాల్గొన్నారు.కాగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం వ్యాపారులు,స్థానిక బస్తీ సంఘాల ఆద్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన చేస్తామన్నారు.బంద్ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వం ఎందుకు మొండి వైఖరికి పోతుందనిపరిసర ప్రజలు ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్,బిజెపి నాయకులు ఆలపురుష్తోతం,మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్,టిడిపి నాయకులు కె.డి.దినేష్‌లు జననివాసాల మధ్య ఆసుపత్రి ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.

రామాయణాన్ని సాక్షాత్కరించిన రామ్‌లల్లా వేషధారణ

రవీంద్రభారతి, జనవరి 30 ప్రభాతవార్త :

శ్రీరామ అష్టోత్తర శతనామావళి, శ్రీరామ స్తోత్రం, శ్రీరామ నామ పారాయణాలు వీనులవిందుగా ఒకపక్క సాగుతుండగా 108మంది చిన్నారులు తదనుగుణ వేషధారణల్లో ప్రదర్శనలు రామ్‌లల్లా నామరూప వేషధారణ శీర్షికన కనువిందైన ప్రదర్శనలు కావించి ప్రఖ్యాత వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేసుకుని కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, పంచమవేద నాట్యనిలయం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కన్నుల పండువగా ఆధ్యాత్మిక పరిమళాలను గుభాళింపజేస్తూ భక్తపారవశ్యంతో శ్రీరామనామ స్మరణతో నిర్వహించిన చిన్నారుల రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ వేషధారణల రామ్‌లల్లా నామరూప వేషధారణ నేత్రపర్వంగా సాగి రవీంద్రభారతిలో రామాయణాన్ని సాక్షాత్కరించి ప్రఖ్యాత వీక్షకులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. పవిత్ర అయోధ్యలో శ్రీరామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, డైరెక్టర్, నాట్యగురువు ఆర్.కనకదుర్గ స్వయంగా శ్రీరామ్‌లల్లా నామరూప వేషధారణ పేర రూపొందించి విజయవంతంచేసి ఆయా రికార్డ్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభాకార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, నరసింహాచారి, భారత్ వరల్డ్ రికార్డ్స్, వరల్డ్‌వైబ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధ్యక్షులు లయన్ కె.వి.రమణారావు, లలితారావు తదితరులు ఆయా వేషధారణలతో తన్మయుల్ని చేసిన చిన్నారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహూకరించి ఎంతగానో అభినందించారు.

బాలికల సాధికారత కోసం ఫిబ్రవరి 2న " రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ "

హైదరాబాద్, జనవరి, 30 ,ప్రభాతవార్త:

సమాజ సేవకు, సంక్షేమానికి అంకితమైన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ, సేవా భారతి తన వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ 9వ ఎడిషన్ ను ఫిబ్రవరి 02 ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నది. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రీడమ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జీఎం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ స్వప్న మహేరియా, ప్రసన్న కాంత్, సేవా భారతి ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుమలత, సంయుక్త కార్యదర్శి జయప్రద తదితరులు హాజరై కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, టీ షర్ట్స్, బిబ్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రన్ లో పాల్గొనేందుకు ఇప్పటికే 10 వేల మంది తమ పేరు నమోదు చేసుకున్నారన్నారు. బాలికల సాధికారత కోసం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. 2004 లో కేవలం 11 కేంద్రాలతో ప్రారంభమై, ఇవ్వాళ 300 కిషోరీ వికాస కేంద్రాలను ఏర్పాటు చేశాం అన్నారు. సమాజంలో ఉన్న అవసరాలను బట్టి వివిధ రంగాల్లో సేవా భారతి సేవలు అందిస్తుందన్నారు. రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవాభారతి కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా

రన్‌టీషర్ట్ ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి, చేతన్, స్వప్న , సుమలత, జయప్రద తదితరులు

హైదరాబాద్ లోని మురికి వాడల్లోని ఆడపిల్లల అభ్యున్నతికి కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈకిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు ప్రతి ఏడాది 10 వేల మంది బాలికలకు సాధికారత కల్పించించామని . 2030 నాటికి లక్ష మంది ఆడపిల్లలకు సాధికారత సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ సేవా భారతి అధ్యక్షురాలు ఉషా అయ్యర్, రన్ అంబాసిడర్ సరిత నర్మెట్ట, శ్రీనివాస్ తాడూరి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజ్ఞప్తి చేశారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా ముషీరాబాద్ డివిజన్, బాపూజీ నగర్‌లో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపులో భాగంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు పూర్తయినా 420 హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అధికార పగ్గాలు చేపట్టాక అబద్ధాలు చెబుతూ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మహాత్మాగాంధీనే కళ్లు తెరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, నాయకులు పోతుల శ్రీకాంత్, ఆకుల అరుణ్‌కుమార్, ముఠా నరేష్, ముచ్చకుర్తి ప్రభాకర్, పున్నా సత్యనారాయణ, శివ ముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, పాశం రవి, గోరక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో అద్దంకి దయాకర్

భక్తులకు అన్నదానం చేస్తున్న దయాకర్

నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ పట్టాభి రామాంజనేయ ఆలయ ప్రాంగణంలోని సాయి బాబా మందిరంలో గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యే

లక్ష డప్పులు.. వేల గొంతులను జయప్రదం చేయండి

డప్పులతో దళిత సంఘాల నాయకులు

నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త

ఫిబ్రవరి 7న నగరంలో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శనలో జయప్రదం చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక కుత్బుల్లాపూర్ అధ్యక్షులు మేకల నగేష్ గురువారం పిలుపునిచ్చారు. ప్రదర్శన ఏర్పాట్లలో భాగంగా తన తల్లిదండ్రులు మేకల మంకమ్మ పోచయ్య జ్ఞాపకార్థం కోసం 40 డప్పులు తన సొంత ఖర్చులతో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డినెన్స్ ప్రకారం మాదిగ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించడం చట్టబద్ధమైనదని దీనిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేసుకోవాలని సర్వహక్కులు కల్పించింది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయకుండా కొన్ని శక్తులు అడ్డుపడుతున్న సమయంలో దళిత సంఘాలు ఐక్యం చేసేందుకు లక్ష డప్పులు వేల గొంతులతో తమ నాడిని వినిపించేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన తెలుగులో మాదిగలు వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న యావత్ ప్రజానీకం లక్షలాదిగా తరలిరావాలని కోరారు.

మరో 10 డప్పులను అందించిన సీనియర్ జర్నలిస్ట్ కొలెపాక వెంకట్

మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా దళితులను తనవంతుగా ఐక్యం చేసేందుకు సీనియర్ జర్నలిస్ట్ కొలెపాక వెంకట్ తన సొంత ఖర్చులతో ఫిబ్రవరి 7న జరిగే మహా ప్రదర్శనకు 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా డప్పులను అందించిన వారికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి : బాల్‌రాజ్ యాదవ్

సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్,జనవరి 30 ప్రభాతవార్త: యుద్ధ నౌక,ప్రజా గాయకుడు గద్దర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నేత బాల్‌రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వకుండా అడ్డుకోవడంతో పాటు గద్దర్‌పై అనుచిత వాఖ్యలు చేసి నందుకు నిరసనగా గురువారం మధ్యాహ్నం సికింద్రాబాద్ జెబిఎస్ చౌరస్తాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎస్.వెంకటేశ్, మారుతీ గౌడ్, డి.బాబురావ్, బద్ధం బల్వంత్ రెడ్డి, గుడ్డుబాయ్, సదానంద్, అరుణ్ యాదవ్, సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ హయాంలోనే అభివృద్ధి : సంతోష్ యాదవ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 30 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్.శ్రీగణేష్ ప్రజకలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ తెలిపారు. గురువారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులకు 2.70 నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. డివిజన్ కార్పోరేటర్ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా డివిజన్‌లో తామే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గొప్పలు చెప్పుకోవడం, ఫొటోలో ఫొజులుపెట్టడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి.శివకుమార్, (జూలు), ప్రతీక్ రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట, జనవరి 30 ప్రభాతవార్తః ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందజేస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మారేడ్‌పల్లికి చెందిన పేద మహిళ రాజమ్మ ఆనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. వైద్యం కోసం మంజూరైన 1 లక్ష రూపాయలకు సంబంధించిన పత్రాలను ఆమేకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలస్తూ వారిని అన్నివేళలా ఆదుకుంటున్నట్లు తెలిపారు.

రోగాలు సకాలంలో వైద్యం చేయించుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, జనవరి 30 ప్రభాతవార్తః ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, సకాలంలో వైద్యం అందించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో బేగంపేట, అమీర్‌పేట డివిజన్ లకు చెందిన 13 మంది లబ్ధిదారులకు 3.93 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందించే విషయంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నామన సంతోష్ కుమార్, శ్రీహరి, కిషోర్, కర్నాకర్ రెడ్డి, కూతురు నర్సింహ, శేఖర్, గోపిలాల్ చౌహాన్, ఆరీఫ్, బలరాం, అఖిల్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహ చికెన్ కంపెనీ అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, జనవరి 30 ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూకబ్జాలు, జలదోపిడీతో దౌర్జన్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ పరిశ్రమపై ప్రభుత్వం తక్షణమే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల క్రితం స్నేహ చికెన్ ఫ్రాల్టి చిన్న పరిశ్రమను స్థాపించడం జరిగిందని, దీన్ని విస్తృతం చేయడంతో ఒక కంపెనీగా మారిందని ఆయన చెప్పారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచాల మాట్లాడుతూ జిల్లాలోని పెద్దమందడి మండలం, వెల్కూరు శివారులోని సర్వే నెంబరు 22/1లో గల ప్రభుత్వ భూమిని ఆ కంపెనీ కబ్జా చేసిందని, అక్కడే కొన్ని నిర్మాణాలు కూడా అక్రమంగా చేపట్టిందని, దీనిపై ప్రభుత్వానికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తమ సంస్థ సర్వే చేసి రికార్డులు పరిశీలించిన తరువాత 22/1 సర్వేలోని 1.25 ఎకరం భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, గత ఏడాది ఫిబ్రవరి 28న స్నేహ చికెన్ కంపెనీకి నోటిసులు జారీ చేయడం జరిగిందన్నారు. నోటిసులు జారీ చేసి 10 నెలలు గడిచినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తే ఏలాంటి అక్రమణలు జరగలేదని అధికారులు చెప్పారని, దీని వెనుక బారీగా ముడుపులు తీసుకుని పరిశ్ర

సమావేశంలో మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

మకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెటతెల్లమైందని ఆయన ఆరోపించారు. స్నేహ చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు పది లక్షల లీటర్లు నీరును తరలించుకుంటున్నదని, నీటి తరలింపు 0.01289 టిఎంసిలను మించకూడదన్ నిబంధన ఉన్నప్పటికి, కాలపరిమితి పూర్తయిన కొనసాగిస్తున్నదని ఆరోపించారు. తాగునీరు, సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే కంపెనీ నీరు దోపిడీ చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. గత ప్రజా ప్రతినిధుల అండదండలతో కంపెనీ రెచ్చిపోయిందని, పర్యావరణానికి తూట్లు పొడించిందని, రామన్‌పాడు డ్యామ్ నుంచి కలుషీతమైన నీరు తాగి ప్రజలు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారని రాచాల ఆవేదన వ్యక్త చేశారు.

పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మా : బిఆర్ఎస్



మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త

తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందల ఆదేశాల మేరకు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృహకల్పలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రఘూవేంద్ర రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, కుమార్ రెడ్డి, ముత్యాలు, బిక్షపతి, జస్వంత్, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, అజయ్ చౌదరి, మహిళా నాయకులు నర్మదా, స్వర్ణ కుమారి, సుకన్య, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ఎన్ఎంసి యువజన విభాక్షణ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజి కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అందరం కృషి చేయాలి

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

నార్సింగి, జనవరి 30 ప్రభాతవార్త :

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు బాపూజి చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, డిఇఇ యాదయ్య, మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై కౌన్సిల్‌లో ధ్వజమెత్తిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

కౌన్సిల్‌లో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జనవరి 30 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్లో ప్రజా సమస్యలపై డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ గురువారం జరిగిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తారు. డివిజన్లో ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదని మండిపడ్డారు. ఏడాదికాలంగా డివిజన్లోని ఏ ఒక్క కాలనీ, బస్తీ, ప్రధానరోడ్లపై స్ట్రీట్లు వెలగడంలేదని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన క్రమంలో సమస్య పరిష్కారం కావడంలేదని పేర్కొన్నారు. కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన స్ట్రీట్ల బల్బులు ఏర్పాటు చేసిన రెండోరోజే కాలిపోతున్నాయని కౌన్సిల్లో ప్రస్తావించారు. కొత్త పోల్స్ ఏర్పాటు చేయడం లేదని కార్పొరేటర్ స్వయం గా తిరిగి పర్యటించి స్ట్రీట్ల విషయంలో అధికారుల దృష్టికి తెచ్చినా కూడా పట్టించుకునేవారే లేకుండా పోయారన్నారు. డివిజన్ లో పారిశుధ్య సమస్య కూడా తీవ్రంగా ఉందని ఏ రోడ్డులో కూడా పరిశుభ్రత పాటించడంలేదని కౌన్సిల్లో ప్రస్తావించినట్లు కార్పొరేటర్ పావనివినయ్కుమార్ తెలిపారు. అదేవిదంగా డివిజన్లోని పార్కులను సుందరీకరించాలనే అంశాన్ని కూడా ప్రసా వించగా నెలరోజుల్లో సమస్యలు పరిష్కారదిశగా చర్యలు తీసుకుంటామని మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి హామీనిచ్చారని ఆమె వివరించారు.

బ్రహ్మోత్సవాలను విజయంతం చేయాలి : జంపనప్రతాప్

కంటోన్మెంట్,జనవరి 30 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి న్యూ సిటీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో 23వ బ్రహ్మోత్సవ వేడుకలు వచ్చే నెల 10 నుంచి ప్రారంభం అవుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. గురువారం బ్రహ్మోత్సవ వేడుకల సందర్భంగా విడుదల చేసిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు రాంమోహన్, లక్ష్మణ్, ఆత్మానంద రెడ్డి, మోహన్ రావ్, జగన్నాధం, యాదయ్య, నర్సింగ్‌రావ్, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయపరమైన సేవలను వినియోగించుకుని ముందుకు సాగాలి : న్యాయనిపుణులు

సమావేశంలో పాల్గొన్న న్యాయనిపుణులు

చిక్కడపల్లి, జనవరి 30 ప్రభాతవార్త: న్యాయపరమైన సేవలను వినియోగించుకుని ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ లా కళాశాల ఆధ్వర్యంలో ఉచిత న్యాయ అవగాహన సేవా కార్యక్రమం జరిగింది. లింగ వివక్ష, జెండర్ ఈక్వాలిటీ అండ్ సెన్సిటివిటీ నిర్వహించిన సమావేశంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విష్ణు ప్రియ, లా కాలేజ్ ప్రిన్సిపల్, టీచింగ్ ఫాకల్టీలు పాల్గొన్నారు. జెండర్ ఈక్వాలిటీ అండ్ డిస్క్రిమినేషన్ అనే అంశం పై , రెండవ రోజు సమానత్వం మరియు లింగదీక్షన అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతినెల ఉచిత న్యాయ అవగాహన, ప్రతినెల మూడో శనివారం ఉచిత న్యాయ సలహా సలహా శిబిరంను పూర్వ విద్యార్థుల ద్వారా న్యాయ సహాయాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు న్యాయపరమైన అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. లా కాలేజీ ద్వారా న్యాయపరమైన సేవలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా బాలబాలికల సంరక్షణకై పనిచేసిన ప్రభుత్వ ప్రభుత్వాంతర యంత్రాలనుగాను గురించి తెలియజేస్తూ ఛ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 1098 1090 181 అనే నెంబర్లకు విద్యార్థులకు అందించిన అవగాహన కల్పించారు. డైరెక్టర్ డాక్టర్ విష్ణు ప్రియ మాట్లాడుతూ లీగల్ యాడ్ సర్వీస్ యొక్క రాజ్యాంగపరమైన అంశాలను నొక్కి చెబుతూ ఇది మన అందరి బాధ్యత కళాశాల గొప్ప కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ , ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

ఫత్తేదర్వాజాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,జనవరి 30 ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పాతబస్తీ ఫత్తేదర్వాజాలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్య లాల్,అబేద్ అలీ.భాను చందర్ యాదవ్,హమీద్ ఉద్దీన్,నసీర్,ప్రవీన్,బారి ఖాన్, బిలాల్,అహ్మద్ పాల్గొన్నారు.

ముగిసిన స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్

కంటోన్మెంట్, జనవరి 30 ప్రభాతవార్తః నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ ఆఫ్ ఇన్టాలెక్చువల్ డిసబులిటీ మేధో వైకల్యాలు (ఎన్ఐఈపీఐడీ) సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులు తమ ప్రత్యేకతలను చాటుకోవడానికే 30వ జాతీయస్థాయి స్పెషల్ ఎంప్లాయిస్ మీటు రెండు రోజులుగా నిర్వహిస్తున్నది ఈ నేపథ్యం లో గురువారం జరిగిన స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్ ముగింపు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంస్థ డైరెక్టర్ బీవీ రాంకుమార్ జ్యోతితోకలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం పలువురు దివ్యంగన్ విద్యార్థులకు, టీఎల్ఎం కిట్లు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ పలు సంస్థలు సాధారణ పౌరులకు

స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ధీటుగా దివ్యాంగులకు సమాన హక్కులను కల్పించడమేకాకుండా సమాన వేతనాలు ఇస్తుండడం సంతోషకరమని అన్నారు. ఈ సదస్సు ద్వారా ఉద్యోగావకాశాలుపొందిన దివ్యాంగులు తమ శక్తిని నిరూపించుకోవాలి అన్నారు కార్యక్రమం లో వివిధ రాష్ట్రాలకు చెందిన దివ్యంగులు వారి శిక్షకులు తదితరులు పాల్గున్నారు.

ఉద్యోగుల న్యాయమైన సమస్యలు త్వరలో పరిష్కారం : మారం జగదీశ్వర్

నాంపల్లి, జనవరి 30 ప్రభాతవార్త : పెండింగ్‌లో అపరిష్కృతంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు, కోర్కెలు పరిష్కారదిశగా శాయశక్తులా ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని, త్వరలో పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తెలిపారు. ఆయా పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి సవివరంగా తీసుకువెళ్లి వివిధరూపాల్లో ఒత్తిడి పెంచుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర సహకారశాఖ కార్యాలయంలో టీఎన్జీఓ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2025 డైరీని జగదీశ్వర్ ఆవిష్కరించి ప్రసంగించారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని, కొంత ఓపిక అవసరమన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల పీఆర్సీ, పెండింగ్ డీఎలు, బిల్లులు, ఆరోగ్యకార్డులు తదితర సమస్యల పరిష్కార దిశగా వారంతా ఎదురుచూస్తున్నారని, అవి తప్పక నెరవేరుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ సహకారశాఖ ఉద్యోగుల సమస్యలు నెరవేర్చడానికి త్వరలో కమిషనర్‌తో చర్చించి న్యాయం

సంఘం 2025 డైరీని ఆవిష్కరిస్తున్న జగదీశ్వర్, ముజీబ్, శ్రీధర్‌గౌడ్, జగన్‌మోహన్‌రావు, భీమ్‌రాజ్, చంద్రశేఖర్ తదితర అతిథులు

చేసేందుకు పాటుపడతామని హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సహకార ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి రాజవర్ధన్, టీసిజీఓ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి భీమ్‌రాజ్, ఉపాధ్యక్షుడు యాదగిరి యాదవ్, కోశాధికారి చంద్రశేఖ్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షురాలు రేణుక, నిర్మల, రాజకుమారిలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలకు బద్ధిని ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతి

నార్సింగి, జనవరి 30 ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420.హామీలను అమలు చేసే బిద్దిని కల్పించాలని కోరు తూ మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. గురువారం బండ్లగూడ కార్పోరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు నాయకత్వంలో హైదర్షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ ట్రస్టు వద్ద ఉన్న బాపూజీ విగ్రహంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడమొక్కటే తలంపుగా అలవిగాని హామీలనిచ్చి 420. రోజులుగా అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలకు లు ఒక్కటంటే ఒక్క హామీనికి కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ, రుణమాఫీ వంటి పతకాలను అటకెక్కించారన్నారు. రుణమాఫీ కాలేక లక్షలాది మంది రైతులు ఆవేదన చెందు తున్నారన్నారు. 412.మంది రైతులు ఆత్మహత్యకు కాంగ్రె స్ సర్కారు చర్యలే కారణమన్నారు. కేసీఆర్ హయాంలో 6,47,479.మందికి రేషన్

కాంగ్రెస్ పాలకులకు బుద్ధిని ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నేతలు.

కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 100.మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన హామీలను, వైఫల్యాలను ప్రజా కోర్టుల్లో ఎండగడుతామని నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మాజీ కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకులు శాంతి నాయక్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

సైఫాబాద్, జనవరి 30 ప్రభాతవార్త:

ప్రజా గాయకుడు గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐకి చెందని ఆనేక మంది విద్యార్థులు గురువారం బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల ఎదుట ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ నాయకులు నల్లవెట్లి యశ్వంత్, దాసరి కార్తిక్, నాగరాజు, వరుణ్, లక్ష్మన్ తదితరులు మాట్లాడతూ దేశంలోని కోట్లాది మంది ప్రజలు తన ఆటపాటల ద్వారా చైతన్యం కలిగించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన గద్దర్‌పై బండి సంజయ్ తప్పుడు వ్యాఖ్యలు దారుణమన్నారు. తక్షణమే గద్దర్‌కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు యాదుల్, సతీష్, శివానర్, మణికంఠ, అనిల్, ప్రభు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులందరికీ ఒకే పెన్షన్ ఇచ్చేలా బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాలి

-కేంద్ర వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేష్ అగర్వాల్

కేంద్ర వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి (దివ్యాంగజన్) డాక్టర్ రాజేష్ అగర్వాల్‌కి వినతిపత్రాన్ని అందిస్తున్న డ

వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా చూడాలని వినతి

వనస్థలిపురం. జనవరి.30.ప్రభాతవార్త

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని ఆయన నివాసంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, బి.ఎన్.రెడ్డి డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోగుల రాంబాబు 118 జిఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇంటి యజమానులకు, ఇంటి పన్ను (పిటిఐఎన్) తోపాటు,వేకెంట్ ల్యాండ్ టాక్స్ నోటీసులు (విఎల్టిఎన్) కూడా వస్తున్నాయని, అట్లా వచ్చిన వైదేహినగర్ నార్త్ కాలనీ మరియు వైదేహినగర్ కాలనీ ఇంటి యజమానుల లిస్టును దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి అందజేస్తూ, 118 జిఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇంటి యజమానులకు ఇంటి పన్ను మాత్రమే రావాలని వారికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా తొలగించాలని వారికి వినతిపత్రాన్ని అందజేశారు. వారు వెంటనే స్పందించి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లోని జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో సంప్రదించి దీనికి సంబం ధించిన విషయాలను మీకు రిప్రజెంటేషన్ పంపిస్తామని, 118 జిఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇంటి యజమానులకు, ఇంటి పన్ను మాత్రమే ఉండాలని, వారికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ రాకుండా తొలగించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోగుల రాంబాబు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తున్న శ్రీదేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన ఆర్చ్ ప్రారంభం

కాలనీ ఆర్చిని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం. జనవరి.30.ప్రభాతవార్త

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్, మహాలక్ష్మీ కాలనీ, బృందావన్ మెడోస్ కాలనీ లో నూతనగా ఏర్పాటు చేసిన ఆర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్, యాదయ్య గౌడ్ ,నందకిషోర్, విష్ణు, మహిళ నాయకురాలు విద్యా రెడ్డి, ఆంజనేయులు, మురళి, అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సుమన్, వెంకటేశ్వర్లు, ఆదిశేషులు, రామకృష్ణ, శేషు, సురేష్, శంకర్, పోలయ్య, జగన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రవీందర్, రాజు మరియు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో వివక్ష
-బిక్షటన చేసిన కార్పొరేటర్లు

నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్లు

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త: నిధుల కేటాయింపుల విషయంలో జిహెచ్ఎంసి వివక్ష ఆధ్వర్యంలో కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా కార్పొరేటర్లు నాయికోటి పవన్‌కుమార్, చింతల అరుణ సురేందర్‌యాదవ్, ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ తదితరులు జిహెచ్ఎంసి కార్యాలయం ముందు భిక్షటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటనలు చేస్తున్నాడని ఆ నిధులను ఎక్కడికి మళ్ళించారని ప్రశ్నించారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో అనేక సమస్యలు తాండవం చేస్తుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని సత్కరించిన నాయకులు

జాన్ వెస్లిని సన్మానిస్తున్న సిపిఎం నాయకులు

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త: సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని ఎన్టీఆర్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఎం ఎన్టీఆర్‌నగర్ శాఖ కార్యదర్శి ముడావత్ గోపినాయక్, కట్ట శ్రీనివాస్, రామావత్ పాండునాయక్ తదితరులు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు జాన్ వేస్లీ యూవజన సంఘం నుండి సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరకు ఎదిగి ప్రజాపోరాటాలలో పాల్గొన్నారని, ప్రజాసమస్యలు పరిష్కరించడంలో, వామపక్ష భావజాలాన్నీ తీసుకొని వెళ్లారని అన్నారు. భవిష్యత్ లో తెలంగాణా రాష్ట్రంలో పార్టీనీ ప్రజా సంఘాలను అభివృద్ధి చేయడానికి ప్రజాసమస్యలు పరిస్కరించడానికి కార్యకర్తలు అందరు ముందుంటారని అన్నారు.

ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్

పోలీసులు అరెస్ట్ చేసిన ఉప్పల్ నియోజకవర్గం కార్పొరేటర్లు, ఇతర నేతలు

ఉప్పల్, జనవరి 30 ప్రభాతవార్త : ప్రభుత్వ చేతగానితనం వల్లే బిఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేస్తున్నారని పలువురు కార్పొరేటర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్‌శేఖర్ తదితరులను అరెస్ట్ చేసి రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాని పాలన చేస్తున్నారని, ప్రజా సమస్యలపై ప్రశ్నించిన కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ పై ప్రేమ్ కుమార్, మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దృశ్యం

ఉప్పల్‌లో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

భారత యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గ్రామ పెద్దలు

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్న

మహాత్మాగాంధీకి ఘన నివాళి

ఉప్పల్ సర్కిల్‌లో

ఉప్పల్, జనవరి 30 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్‌లో గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ వార్డు కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉప్లప్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, బజారు జగన్‌గౌడ్, లుకాస్, ఈగ అంజయ్య, లింగంపల్లి రామకృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మంద మురళీ రెడ్డి, ప్రేమ్, జీవన్, భాస్కర్, జనగామ రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీరాములు, ప్రశాంత్‌రెడ్డి, మోహన్ నాయక్, నాగరం వెంకటేష్, నాగూర్‌బాషా, నవీన్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గాంధీజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో..

ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యువజన సంఘం కన్వీనర్ మేకల శివారెడ్డి, సల్ల రాజిరెడ్డి, బొమ్మగోని దాస్‌గౌడ్, బజారు ప్రేమ్‌కుమార్, ఏసూరి యాదగిరి, బజారు జగన్నాద్‌గౌడ్, వేణుగోపాల్, మురళీకృష్ణగౌడ్, హరికృష్ణ, హేమంత్, రాము తదితరులు పాల్గొన్నారు. యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా చేస్తున్నామని తెలిపారు. గాంధీజీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నేతలు పాల్గొన్నారు.

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లో...

వనస్థలిపురం. జనవరి.30.ప్రభాతవార్త : జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రస న్న రామ్మోహన్ గౌడ్ విజయపురి కాలనీలోని మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో ఎల్ బి నగర్ యువజన కాంగ్రెస్ నాయకులు విజయపురి కాలనీ ఫేజ్ 1 అధ్యక్షులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు పర్వత రెడ్డి, కార్యదర్శి విష్ణు వర్ధన్ రావు, ప్రతినిధులు సాయి రామ్, వేముల మోహన్, ప్రసాద్ రావు ఉన్నారు.

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన : ఆర్టిఓ కిష్టయ్య

మలక్ పేట ,జనవరి 30, ప్రభాతవార్త: వాహనదారులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలని పురస్కరించుకొని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో ముసారాంబాగ్ లో ద్విచక్ర వాహనదారులకు నిర్వహించిన హెల్మెట్ ర్యాలీని ఎంవిఐ రమేష్ బాబు తో కలిసి ఆర్టీవో లెక్కల కిష్టయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నియమ, నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, కార్లు నడిపే వారు సీటు బెల్టులు ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని కోరారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విస్తృతంగా ట్రాఫిక్ ని

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంవిఐ రమేష్ బాబు తదితరులు

యమ, నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు పలు ప్రాంతాలలో ర్యాలీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ లు రమేష్ బాబు, బలరాం, రాధిక, నరేంద్ర పాల్ సింగ్, ఏఎంవి ఐలు రజిని, మధుసూదన్ రెడ్డి, జాన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ప్రవీణ్ కుమార్, అంజుమ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓ మహాత్మా మీరు మళ్లీ పుట్టాలి : సబితా ఇంద్రారెడ్డి

- మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి బిఆర్ఎస్ వినతి

హుడా కాంప్లెక్స్, జనవరి 30, ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం లోని సరూర్నగర్ డివిజన్ సీనియర్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, ధర్పల్లి అశోక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి చ్చిన 420 హామీల వినతి పత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి. తెలంగాణ రాష్ట్ర మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్ . ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓ మహాత్మా మీరు మళ్ళీ పుట్టాలి ఎందుకు అంటే ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు(420) రోజులు గడుస్తున్నా 420 హామీలు ప్రజలకు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా సరిగ్గా నెరవేర్చలేదని ఆరోపించారు. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని , పరిపాలన పై ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టాను సారంగా పరిపాలిస్తున్నారని అన్నారు. హామీలు ఇచ్చి మర్చిపోయారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓ మహాత్మా మీరైనా ప్రభుత్వానికి సద్ది చెప్పి



మహాత్మ గాంధీ కి వినతి పత్రం అందిస్తున్న సబిత రెడ్డి

ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సుశీల రెడ్డి , మైనార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్, మురుకుంట్ల అరవింద్,గౌని శ్రీనివాస్ గౌడ్, నాగేష్, సాజిద్, రాజేష్ గౌడ్ , కొండా గిరి గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ వుత్తుపల్లి శ్రీనివాస్, రిషి ,సాదిక్, జహీర్, పుట్టం విజయ్ ,ప్రత్యుష్ , మధునాగుల మహేందర్, గోవర్ధన్ రెడ్డి ,రాగం సునీల్ యాదవ్ ,కడారి రాజు యాదవ్, ధర్పల్లి మానస్, సాలమ్మ,రజాక్, సాజిద్, రాజశేఖర్, గుప్రాన్ ,భాగ్య లక్ష్మీ, వసంత ,సుధ ,శృతి , జగదీష్ ,రమేష్ గౌడ్ , కిరణ్, యాదగిరి ,ప్రశాంత్ ,ఏలాద్రి,కిషోర్, మురళి ,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జేబులు నింపుతుంటే టిఆర్ఎస్‌కు కడుపు మండుతుంది

-ఆర్థిక విధ్వంసం సృష్టించి దోంగే దొంగ అంటున్న గత ప్రభుత్వ నాయకులు

-రైతు ముసుగులో రాజకీయ నాయకులు ఉద్యోగులపై దాడి

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఎల్.బి.నగర్, జనవరి 30 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోపిడీ చేసి ఆర్థిక విధ్వంసం సృష్టించిన గత ప్రబుత్వ నాయకులు దోంగే దోంగ అంటూ మరోసారి విధ్వంసానికి దిగుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ఉద్యోగుల సంఘం సెంట్రల్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని బుధవారం మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్లోని వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ ఉద్యోగుల సంఘం సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపరమైన అంశంతో ఉన్నవారే ఉద్యోగులపై దాడికి దిగుతున్నారని అన్నారు. ప్రజలకు అన్నం పెట్టే ఏ ఒక్క రైతు కూడా దాడులకు పాల్పడడని, కడుపు మార్చుకొని అన్నం పెట్టే రైతులను టిఆర్ఎస్ నాయకులు వీధిలోకి తీసుకు వస్తున్నారని అన్నారు. అధికారంలో ఉంటే ఒకలాగా అధికారం కోల్పోతే మరో రకంగా టిఆర్ఎస్ నాయకులు వ్యవహరించారని మండిపడ్డారు. ఉద్యోగులతో కాంగ్రెస్ ప్రబుత్వం ఫ్రెండ్లీగా ఉం

వ్యవసాయ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు

టుందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తాము అండగా నిలుస్తామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కోహెడ మార్కెట్ నిర్మాణం పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధానకార్యదర్శి హుస్సేనిముజీబ్, వ్యవసాయ మార్కెట్ శాఖ సంచాలకులు ఉదయ్‌కుమార్, లక్ష్మీబాయి, లక్ష్మణుడు, రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ సబ్యుడు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్నా గణేష్‌నేత రాష్ట్రంలోని ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జిల్లా బిఆర్‌టియు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్ యాదవ్

రంగారెడ్డి జిల్లా బిఆర్‌టియు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామక పత్రం అందుకుటున్న శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

ఉప్పల్, జనవరి 30 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా బిఆర్‌టియు వర్కింగ్ ప్రసిడెంట్‌గా సి.హెచ్.శ్రీనివాస్ యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, కనీస వేతనాల మండలి మాజీ చైర్మన్ పి.నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, పోలే నిరంజన్, జిల్లా అధ్యక్షుడు పరుశరామ్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిఆర్‌టియు వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన కమిటి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గత 25 సంవత్సరాలుగా యంగ్‌మెన్ సెవెన్‌సీటర్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేసిన శ్రీనివాస్‌యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేశారని వారు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన
-ఎసిపి శ్రీనివాసరావు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎసిపి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మి మాధవి తదితరులు

ఉప్పల్, జనవరి 30 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి, ఆర్ఐ బాబ్యానాయక్, ఎస్ఏ మల్లేష్, ప్రభాకర్, ఎఎస్ఐ భారతి తదితరులతో కలిసి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా వాహనాలపై ప్రయాణిస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు సీటు బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, నిబంధనలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సీటు బెల్ట్ ధరించాలని, వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

తుర్కయంజాల్ జనవరి30,ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు సెంట్ పాల్స్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ స్కూల్లో నిర్వహించిన అండర్ 14 అండర్ 17 క్రికెట్లో లక్ష్య స్కూల్ తొర్రూర్ విద్యార్థులు అండర్ 14 మొదటి బహుమతి,మరియు అండర్ 17 రెండో బహుమతి గేలిచారు. ఈ సందర్భంగా కోచ్ సంతోష్ మాట్లాడుతూ మొదటి, రెండవ బహుమతులు తమ పాఠశాల విద్యార్థులు గెలవడం సంతోషతగ్గ విషయమని అన్నారు. క్రీడలో మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని, పిల్లలందరూ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరియు తల్లిదండ్రులు పిల్లలను క్రీడలకు ప్రోత్సహించాలని కోరారు. గెలిచిన వారికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేశారు.

హామీలను నెరవేర్చే బుద్ధిని కాంగ్రెస్‌కు ప్రసాదించాలని బాపూజీకి వినతి

జిల్లెలగూడ చెరువు కట్టపై బాపూజీకి వినతి పత్రం ఇస్తున్న మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నేతలు

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధిని కాంగ్రెస్‌కు ప్రసాదించాలని కోరుతూ గురువారం జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. బిఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల నేపథ్యంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తాజా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు అర్కల భూపాల్‌రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి తదితరులు మహాత్ముని విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేసి బాపూజీకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యరక్రమంలో దీప్‌లాల్ చౌహాన్, సిద్దాల బీరప్ప, దిండు భూపేష్‌గౌడ్, ఎం.ఎ.రజాక్, గడ్డమీది లక్ష్మణ్ ముదిరాజ్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిద్దాల భరత్, బలరామకృష్ణ, అబ్బనమోని గోపియాదవ్, పాలపర్తి విజయలక్ష్మి, జమాల్పూర్ సునీత, సుర్విలత శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సబితా ఇంద్రారెడ్డి అండ..

దివ్యాంగునికి బ్యాటరీ ట్రై సైకిల్‌ను అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ, నాదర్‌గుల్ గ్రామాలకు చెందిన పలువురు దివ్యాంగులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అండగా నిలిచి వారికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళను అందజేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానికుడైన దివ్యాంగుడు నవీన్‌గౌడ్‌కు అదే విధంగా నాదర్‌గుల్‌కు చెందిన మరో ముగ్గురికి సబితారెడ్డి ఆర్‌సిఐ రోడ్డు లోని తన క్యాంపు కార్యాలయంలో బ్యాటరీ ట్రై సైకిళ్ళను అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగల విక్రంరెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి, యెల్చల సుదర్శన్‌రెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, అంకంగారి కుమార్‌గౌడ్, కోటగిరి జంగయ్య, జంగాచారి పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : సబితారెడ్డి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సబితా ఇంద్రారెడ్డికి వివరిస్తున్న మీర్‌పేట్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

సరూర్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయించాలని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అధి కారులకు సూచించారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పను లు జరుగుతున్న మంత్రాల చెరు వును అదే విధంగా మీర్‌పేట్ పెద్ద చెరువు క్రీడా ప్రా